# విపరీత ధోరణులు

రోజూ చూస్తూ ఉండే పరిసరాలు, నిత్యం కలసిఉండే వ్యక్తులూ అనుక్షణం మారుతూంటూన్నా మనం ఆ మార్పులను గుర్తించడం, వాటిని అంచనా వేయడం కష్టం. మనకు చాలాకాలంనుంచి తెలిసిన పరిసరాలకూ, వ్యక్తులకూ కొంతకాలం చాలా దూరంగా ఉండి — మళ్ళీ దర్శనం చేసుకున్నప్పుడు — ఈలోగా పరిణమించిన మార్పులు కళ్ళకేగాక, మనసుకు కూడా కొట్టవచ్చినట్లు అర్థమవుతాయి.

కొన్నేళ్ళు ఇతర రాష్ట్రాలలో ఉండి ఇటీవలనే మన ప్రాంతాలకు వచ్చిన నాకు మన యువతులతో, పెద్ద మహిళలలో వచ్చిన మార్పులు చాలా విచిత్రంగానూ, విపరీతంగానూ కనుపించాయి. వర్గాభిమానం అడ్డురాకుండా నిర్మొహమాటంగా విమర్శించుకోవలసిన లక్షణాలు ఎన్నో కనుపించాయి.

మా స్వగ్రామంలో జరిగిన ఒక సంఘటన నన్నీ విలక్షణాలవైపు ఆకర్షించింది. ''సోషల్ వర్కర్''గా తరిఫీదు పొందినదాన్నేమో — ఈ అంశాలను ఆసక్తితో పరిశీలించాను. కొన్నికొన్ని ''హృదయవిదారక'' మనిపించి, "మన ఆంధ్ర సోదరీమణులు ఇంత విపరీత ధోరణులకు మళ్ళినారా !" అని ఆశ్చర్యం కలిగింది.

* * *

కమల నాకు ఆబాల్యస్నేహితు
తగుమాత్రం చదువుకుంది ష
మాగాణి భూమిగల తలిదం్ర
ఒక్కగానొక్క కూతురు. బి. ఏ.
ఉద్యోగం చేసుకుంటున్న అన్న, మె్ర
మోకాలి పర్వతం ఎక్కలేక వ్యవసాయానికే మళ్ళిన అన్నాగల సోదరి. సుగుణశీలయనీ, సంసారపక్షంగా కాపురం దిద్దుకోగల నెమ్మదస్తురాలనీ మిత్రుల మందరం అనుకునేవాళ్ళం.

తలిదండ్రులు ఆమెను ఉద్యోగికిచ్చి పెళ్ళి చెయ్యాలని చాలా ప్రయత్నించారు. లోయర్ డివిజన్ గుమాస్తాగిరి తప్ప — వెనక ఆధరువేమీ లేని వారు కూడా పది

కుమారి రాధ

వేల కట్నం అడుగుతున్నారు. వెనక పొలం పుట్రాకూడా వున్నవారు కావాలని వెదకడంలోనే కమలకు వయసు మీరుతున్నదనే భయం వేసింది. చివరికి 12 వేలు కట్నం ఇచ్చి అయిదెకరాల భాగం రాగల రైతుబిడ్డకిచ్చి పెళ్లి చేశారు.

వరుడు బుద్ధిమంతుడు, అందగాడు, వళ్లొంచి పనిచేసి ఎకరాకు మూడు పుట్లదాకా పండించేవాడు. కమల కోరిక ప్రకారం వేరుపడ్డాడు, భార్యను అత్తారబితంగా చూచుకుంటున్నాడు. కాని మూడేళ్ళు తిరక్కముందే, ముప్పతిప్పల్లో ఇరుక్కుపోయి — ఏనుగంత మనిషీ పీనుగైపోయాడు.

నేను మావూరుకు వెళ్ళిన మర్నాడే ...ను కలుసుకున్నాను. ఆవిడ కళకళ ...గా చాలా సంతోషంగా ఉన్నట్లు ...ంది. తలిదండ్రులు పెట్టిన పది ... బంగారం, పెళ్ళికి అత్తవారు ...ం పన్నెండు తులాల బంగారం ఉంది ...శ్శో. నెక్లెస్ కాక చంద్రహారం, మిరియాల గాజులు, చెక్కుడు గాజులు గాక రాళ్ళ గాజులు, నాలుగు వుంగరాలు, వత్తుదండ కడియంలాంటి అరవంకి... పాత, కొత్త ఫేషన్లు రెండూ వుండాలన్నట్టు అన్నీ ఎక్కువే అనిపించాయి.

ఆ మర్నాడు మరో స్నేహితురాలి ద్వారా తెలిసింది — కమలకు "ఏడువారాల సొమ్ము లున్నట్టు" ఒక్కొక్క నగా అనేక రకాలుగా వున్నాయట ' "దానికేం అంచక్కా వెళ్ళబోస్తున్నది. అదృష్టవంతురాలు !!" అంది ఈ స్నేహితురాలు. కాబోసనుకున్నాను. మేం మాట్లాడుకుంటూండగానే కమల మళ్ళీ మాయింటికి వచ్చింది. నా మెడలోని సన్న గొలుసు (రెండు నవరసులుకూడా ఉండదు) బాగుందట, కంసాలికి చూపి తనూ ఒకటి చేయించుకుంటుందట — అడిగి తీసుకెళ్లింది.

ఆ రాత్రి కమల భర్త తమ వూరు నుంచి వచ్చారట. అర్ధరాత్రివేళ అంకమ్మ శోకా లన్నట్టు పెద్దగోల చెలరేగింది. ఇరుగూ పొరుగు అమ్మలక్కలు వెళ్ళి వినివచ్చారు. ఆగుబ్బుగా చెప్పుకున్నారు. కమల భర్త ఎంత బాగా పండించినా ఏటేటా అప్పులే మిగులుతున్నా యట, ఆమధ్య రెండెకరాలు అమ్మి అప్పులు తీర్చాడట మిగిలిన పొలంలో ఈయేడు చెరకు వేశాట్ట. ఎరువులకు డబ్బు లేదని నానాఅవస్థపడి, భూమి తనఖా బ్యాంకులో వెయ్యి రూపాయలు తెచ్చి ఇంటో పెట్టాట్ట. కమల పుట్టింటికివస్తూ నాలుగు వందలు తెచ్చుకుందట, అతడు ఎరువుల కోసం వెతుతూ చూసుకుని గాభరాపడ్డాడట ఇప్పుడు నగలకేం తొందరా? పొలానికి ఎరువులు అవసరం అని అతని వాదన, "ముచ్చటపడి ఒక చిన్న నగ చేయించుకుని, నాలుగు చక్కని చీరలు కొనుక్కునే ప్రాప్తిలేదని కమల శోకాలు.



"నేను అతన్ని పెళ్లాడకపోతే విషంత్రాగి చచ్చిపోతా నన్నాడు."

"అయితే నీ వేం చేశావు ?"

"ఏం చేస్తాను అతని ప్రాణం కాపాడాను ''

---

ఆఖరికి అతను విసిగి తెగతెంపులే నన్నట్టు కేకలువేసి అప్పటికప్పుడు వెళ్లి పోయాట్ట కమల ''ఎప్పుడూ ఇంతే — ఒక్క అచ్చటా ముచ్చటాలేదు మట్టి పిసుక్కునేవాడి కిచ్చి నా గొంతు కోశా'' రని తల్లిదండ్రులమీద పోట్లాడి రాగాలు సాగిచ్చింది. తల్లి కడుపు చెరువైపో తుంటే తండ్రి గద్దించటాని క్కూడా వీల్లేకపోయిందట.

ఆ తరవాత ఏమైనా జరగనీయండి — కమల ధోరణి ఏమిటో దాని పరిణామా లేమిటో అర్థం చేసుకుంటే, ఎంత విపరీతం ? !

* * *

మా గ్రామానికి దగ్గర బస్తీలో శారదా నేనూ కలసి కాలేజీలో చదువుకున్నాం. ఆమెకూ తలిదండ్రులకూ నచ్చిన వరుడే లభించాడు. ఎవరైనా ఆ జంటను చూసి అసూయ పడవచ్చు ననుకున్నాం స్నేహితులం. కావలసినంత ఆస్తి వుండి, అతనికి పెద్ద వుద్యోగం. నౌకర్లూ, చాకర్లూ — కార్లూ, షికార్లూ — అట్టహాసంగా వున్నాయి హంగులు. ఆవిడ తరచుగా నాకువ్రాసే ఉత్తరాల్లోకూడా అన్నివిషయాలలోనూ సుఖసంతోషాలే పొందుతూన్నట్టు వ్రాసేది.

కాని — ఇప్పుడామె ఇంటికి వెళ్ళి రెండు రోజు లుండేసరికి — అంతా తారు

మారుగా తోచింది. భార్యా భర్తల మధ్య ఏ చిన్న పొరపొచ్చేలు కూడా లేవు. శారద కోరికను భర్త ఆజ్ఞగా స్వీకరించి మనఃపూర్వకంగా తీర్చేవాడు. అత్త, ఆడుబిడ్డలు, మామా, మరుదులూ కూడా ఏ సాలు కొకసారో గాని తరచు కలుసు కోరు. దేనికీ కొరత లేదు.

నేను వెళ్ళిన రోజంతా చిన్నప్పటి సంగతులు మాట్లాడుకుంటూ, నాటి స్నేహితుల పరిచయస్తుల విశేషాలు చెప్పుకుంటూ గడిపాం. మాకు తెలిసిన అందరికంటె శారద జీవితమే ముచ్చటగా వుందనిపించింది. కాని — మర్నాడు సినిమాకు వెళ్ళినప్పుడు, ఆమె భర్త టిక్కెట్లు తేడానికి వెళ్ళినప్పుడు—శారద ఏమన్నదో తెలుసా? "ఏమైనా నీ అంత ముచ్చటైన జీవితం, స్వతంత్రం, సుఖం అందరికీ లభ్యమౌతాయా?" అని నిట్టూర్చింది.

నేను స్వతంత్రంగా ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన ఆవిడకంటే సుఖమేమీ అనుభవించటం లేదనీ, తగిన భర్తతో గడపటంకంటే స్త్రీకి వేరే స్వతంత్ర జీవితం ఏమిటనీ నే నన్నాను.

శారద మరోసారి దుఃఖం ముంచు కొచ్చినంతగా నిట్టూర్చి — "పెళ్ళి పెళ్ళి అని సంబర పడతాం గాని ఏమిటిలెద్దూ; ఆయ నెంతిదిగా వున్నా—అత్తో ఆడబిడ్డో పుల్లవిరుపుడు మాటలంటూనే వుంటారు. వాళ్ళకదనీ, వీళ్ళకిదనీ పెట్టిపోతలు జరపాలని పోరూ — మేమేదో బాకీ వున్నట్టూ......నీకేం — పూచీ పేచీలేని బతుకు!!" అంది.

ఏం చెప్పను? భాగస్వామి లేని జీవితం—ఎంత స్వతంత్రతా, సంపాదనా, చేతినిండా పనీవున్నా—ఎడారిలా వుంటుం దని శారదకు నచ్చజెప్పగలనా? నూటి క్కోటికి కనిపించే బంధువులు కూడా కనిపించకుండా తనూ తన భర్తా ఆకసం మీదనుంచి ఊడిపడ్డ దంపతుల్లాగా వసంతోద్యాన వనంలో వుండాలనా శారద కాంక్ష? ఇది సహజ వాంఛేనా?

* * *

నిజానికి నాకు మానసిక విశ్రాంతి లేకుండా చేసింది శారద మాటలే! జిజ్ఞాసా పూర్వకంగా అనేకమంది స్త్రీల జీవితాలూ, మనస్తత్వాలూ పరిశీలించాను. పదిరోజుల్లో పది తరాలకు సరిపడే వైపరీత్యాలు గమనించాను......

ఈ కాలం "నినాదాల యుగం" అంటారు రాజకీయ సిద్ధాంతులు. తమ కేమి కావాలో తమకే తెలియక — అర్థం లేని లాలసత్వాలూ కోర్కెలూ పెంచు కోడం, అవి తీరలేదని నిట్టూర్చడం — ఒక్క తీయని తలపుతో వసంతం వర్షించుకోగల జీవితాలను — నిప్పులు పోసుకుని నిప్పచ్చరం చేసుకోవడం నేటి యువతుల జబ్బు అనిపిస్తున్నది నాకు.